

## తుర్కియే పార్లమెంటులో ఎంపీల బాహాబాహీ

ఇస్తాంబుల్ : తుర్కియే పార్లమెంటులో శుక్రవారం అధికార, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం దాడులు చేసుకున్నారు. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో వర్కర్స్ పార్టీ నేత క్యాన్ అటలే పార్లమెంటు డిప్యూటీగా ఎన్నికయ్యారు. అయితే ఆయన 2013లో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక నిరసనలకు సంబంధించిన కేసులో జైలు శిక్షను అనుభవిస్తున్నారు. పార్లమెంటుకు హాజరయ్యేందుకు తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. రాజ్యాంగ కోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై శుక్రవారం పార్లమెంటులో జరిగిన చర్చ భౌతిక దాడులకు దారి తీసింది. వర్కర్స్ పార్టీ సభ్యుడిని అధికార పార్టీ సభ్యుడు కొట్టినట్లు వీడియోలో కనిపించింది. చివరికి ఓ మహిళా సభ్యురాలిని కూడా రక్తం కారేలా కొట్టారు. ఈ వీడియోలు వైరల్‌గా మారాయి.

## 25 కిలోల బంగారంతో బ్యాంక్ మేనేజర్ పరారీ

### అసలు బంగారం స్థానంలో నకిలీ నగలు

కోజీకోడ్, ఆగస్టు 16: తాకట్టు పెట్టిన 25 కిలోల బంగారంతో బ్యాంక్ మేనేజర్ పరారైన ఘటన కేరళలో జరిగింది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వడకర బ్రాంచిలో సుమారు 17 కోట్ల రూపాయల విలువైన బంగారాన్ని బ్యాంక్ మేనేజర్ మధు జయకుమార్ అపహరించాడు. ప్రస్తుత మేనేజర్ ఇర్షాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వడకర పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నారు. మధు జయకర్ 2023 జూన్ నుంచి 2024 జూన్ వరకు మేనేజర్‌గా పనిచేసి కొచ్చి బ్రాంచికి బదిలీ అయ్యారు. అయితే అతను ఆ బ్రాంచిలో జాయిన్ కాలేదు. తాకట్టులో ఉన్న బంగారం స్థానంలో నకిలీ నగలు ఉన్నట్టు కొత్తగా వచ్చిన మేనేజర్ గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. 42 మందికి చెందిన ఆ బంగారం విలువ రూ.17 కోట్లుగా లెక్కకట్టారు.



## ఉదయ్‌పూర్‌లో ఉద్రిక్తత

జైపూర్: రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఇద్దరు విద్యార్థుల మధ్య ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతలను రాజేసింది. కత్తిపోట్లకు గురవడంతో ఓ విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని వెంటనే ఎంబీ హాస్పిటల్‌కు తరలించారు. ఈ వార్త బయటకు పొక్కడంతో ఈ దవాఖాన ఎదుట హిందూ సంస్థలు ధర్నా చేశాయి. ఆందోళనకారులు దుకాణాలను మూసివేయించి, నినాదాలు చేశారు. వాహనాలకు నిప్పుపెట్టారు. ఉద్రిక్తతలు పెరగడంతో అధికారులు నగరంలో 144 సెక్షన్ విధించారు.

## 3 మెట్రో, 2 ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్

### కేంద్ర క్యాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ: బీహార్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, మహారాష్ట్రలలో మెట్రో రైలు, విమానాశ్రయాల ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ శుక్రవారం ఆమోదం తెలిపిందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. వీటి విలువ రూ.34,000 కోట్లు అని తెలిపారు. బెంగళూరు మెట్రో రైల్ ప్రాజెక్టు మూడో దశ, థాణే ఇంటిగ్రల్ రింగ్ మెట్రో రైల్ ప్రాజెక్ట్, పుణే మెట్రో ఫేజ్-1 ఎక్స్‌టెన్షన్, పశ్చిమ బెంగాల్‌లోని బగ్డోగ్రా విమానాశ్రయం వద్ద న్యూ సివిల్ ఎన్‌క్లేవ్, బీహార్‌లోని పాట్నా వద్ద న్యూ సివిల్ ఎన్‌క్లేవ్ నిర్మాణాలకు ఆమోదం లభించిందన్నారు. వీటి నిర్మాణం పూర్తయితే ప్రయాణికులు, రోజూ ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులకు మరింత సదుపాయంగా ఉంటుందన్నారు.

# గోల్డెన్ వీసాపై సంపన్నుల చూపు

- భారతీయ ధనికులను ఆకర్షిస్తున్న గోల్డెన్ వీసా
- టాలెంట్, డబ్బులు ఉంటే పిలిచి ఇస్తున్న యూఏఈ
- దక్కిందంటే దుబాయి బాట పట్టేందుకు సిద్ధం
- ఆర్థిక, వృత్తిపరంగా ఎదిగేందుకు అవకాశాలు

దుబాయి, ఆగస్టు 16: అంతర్జాతీయ పెట్టుబడులు, నిపుణులను ఆకర్షించేందుకు యూఏఈ ప్రభుత్వం ఇస్తున్న గోల్డెన్ వీసాలకు భారత్‌లో క్రేజ్ పెరుగుతున్నది. ఆర్థికంగా, వృత్తిపరంగా ఎదిగేందుకు కొత్త అవకాశాలను వెతుక్కుంటూ యూఏఈ గోల్డెన్ వీసా కోసం ప్రయత్నిస్తున్న భారతీయుల సంఖ్య ఎక్కువవుతున్నది. వివిధ రంగాల్లో నిపుణులు, పెట్టుబడులు పెట్టగలిగిన వారికి యూఏఈ రెడ్ కార్పెట్ పరిచి మరీ స్వాగతిస్తున్నది. స్వయంగా వచ్చి గోల్డెన్ వీసాలను అందిస్తున్నది. దీంతో భారత్ నుంచి వెళ్లి విదేశాల్లో స్థిరపడేందుకు సిద్ధమవుతున్న సంపన్నుల్లో చాలామందికి గమ్యస్థానంగా యూఏఈ మారుతున్నది. అంతర్జాతీయ పెట్టుబడి వలసల కన్సల్టెన్సీ సంస్థ హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ జూన్ నివేదిక ప్రకారం 2024లో 4,300 మంది భారతీయ సంపన్నులు దేశం వీడనున్నారు. వీరిలో చాలామంది గోల్డెన్ వీసా తీసుకొని యూఏఈలో స్థిరపడేందుకు మొగ్గు చూపుతున్నారు.




### గోల్డెన్ వీసా ఎవరికి ఇస్తారు ?

- యూఏఈ వైద్య శాఖ, వివిధ శాస్త్రవేత్తల కమిటీల అనుమతితో వైద్యులు, శాస్త్రవేత్తలకు ఈ వీసా ఇస్తారు.
- సాంస్కృతిక, కళల విభాగం అనుమతితో కళాకారులకు, కళా రంగాల నిపుణులు గోల్డెన్ వీసా పొందొచ్చు. ఎక్కువగా మలయాళీ నటులు ఈ వీసా తీసుకుంటున్నారు.
- డిగ్రీ పట్టా, ఐదేండ్ల పని అనుభవం, కనీసం 50 వేల అరబ్ ఎమిరేట్స్ దిర్హామ్‌ల(ఏఈడీ)(రూ.11,42,808) నెలవారీ జీతం ఉన్న ఉద్యోగులు గోల్డెన్ వీసాకు అర్హులు.
- 20 లక్షల దిర్హామ్‌లు ప్రభుత్వానికి డిపాజిట్ చేసి, 2.50 లక్షల దిర్హామ్‌లు పన్ను రూపంలో కట్టి యూఏఈలో వ్యాపారాన్ని స్థాపించాలనుకునే పెట్టుబడిదారులకు ఈ వీసా ఇస్తారు.
- ఐదు లక్షల దిర్హామ్‌ల విలువైన వ్యాపారం ఉన్న వ్యాపారవేత్తలు కూడా గోల్డెన్ వీసాలు పొందొచ్చు.

### గోల్డెన్ వీసాతో ప్రయోజనాలు ఏంటి ?

యూఏఈ ప్రభుత్వం 2019 నుంచి గోల్డెన్ వీసాలు ఇవ్వడం ప్రారంభించింది. అధికారిక వెబ్‌సైట్ ప్రకారం గోల్డెన్ వీసా పొందిన వారికి అనేక సదుపాయాలు కలుగుతాయి.

- వీరికి స్థానిక స్పాన్సర్ లేనప్పటికీ దీర్ఘకాలం యూఏఈలో నివసించేందుకు అనుమతి లభిస్తుంది.
- యూఏఈలోని ఏడు ఎమిరేట్లు అబుదాబీ, అజ్మన్, దుబాయి, ఫుజైరాహ్, రాస్ అల్ ఖైమా, షార్జా, ఉమ్ అల్ కువైన్‌లో ఉద్యోగం, వ్యాపారం చేసుకుంటూ జీవించవచ్చు.
- గోల్డెన్ వీసా ఉంటే ఎప్పుడైనా యూఏఈకి సులువుగా వెళ్లిరావచ్చు.
- వ్యాపారవేత్తలకు అనువైన అనేక సౌలభ్యాలు కలుగుతాయి. స్థాపించే వ్యాపారాలపై పూర్తి యాజమాన్య హక్కు ఉంటుంది.
- గోల్డెన్ వీసా ఉన్న వారు కుటుంబసభ్యులు, కార్మికులు యూఏఈకి వచ్చేందుకు స్పాన్సర్ చేయవచ్చు.

## బాలలకు బెయిల్ నిరాకరించరాదు: సుప్రీం

న్యూఢిల్లీ: క్రిమినల్ కేసులో ఆరోపణలు ఎదుర్కొనే బాలలకు బెయిలును నిరాకరించరాదని సుప్రీంకోర్టు చెప్పింది. అయితే ఆ బాల నిందితుడు బెయిలుపై విడుదలైతే, ఓ నేరస్థుడితో జతకట్టే అవకాశం ఉందని కానీ, నైతిక, శారీరక లేదా మానసిక అపాయానికి గురికావచ్చునని కానీ, అతనిని విడుదల చేయడం వల్ల న్యాయ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని కానీ కోర్టు రికార్డు చేసినపుడు మినహా ఇతర సందర్భాల్లో జువెనైల్‌కు బెయిలును తిరస్కరించకూడదని వివరించింది. ఓ మైనర్‌పై లైంగిక దాడి కేసులో నిందితుడైన జువెనైల్‌కు బెయిలును నిరాకరిస్తూ జువెనైల్ జస్టిస్ బోర్డు, రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సర్వోన్నత న్యాయస్థానం రద్దు చేసింది. ఏడాదిగా జైలులో ఉన్న జువెనైల్‌ను జామీను లేకుండా విడుదల చేయాలని ఆదేశించింది.

## మోదీకి బంగ్లా చీఫ్ యూనస్ ఫోన్

### హిందువులు, మైనారిటీల భద్రతకు కట్టుబడి ఉన్నామని హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 16: బంగ్లాదేశ్‌లోని హిందువులు, ఇతర మైనార్టీల రక్షణ, భద్రతకు ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ అధ్యక్షుడు మహమ్మద్ యూనస్ భరోసా ఇచ్చారు. ఈ మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీకి శుక్రవారం ఆయన ఫోన్ చేశారు. బంగ్లాదేశ్ ప్రధానిగా హసీనా దిగిపోయి తాత్కాలిక చీఫ్‌గా యూనస్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇద్దరూ మాట్లాడుకోవడం ఇదే తొలిసారి. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య, సుస్థిర, శాంతియుత, ప్రగతిశీల ప్రభుత్వానికి భారత ప్రభుత్వ సహకారం ఉంటుందని ఎక్స్‌లో చేసిన పోస్టులో నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. మహమ్మద్ యూనస్ నుంచి తనకు ఫోన్ కాల్ వచ్చిందని, ఇరువురం ప్రస్తుత పరిస్థితులపై భావాలు పంచుకున్నామని ఆయన చెప్పారు. బంగ్లాలో ప్రజాస్వామ్యయుత ప్రభుత్వానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలుపగా, ఆ దేశంలో హిందువులు, ఇతర మైనారిటీల రక్షణ, భద్రతకు యూనస్ హామీ ఇచ్చారన్నారు.

#### బంగ్లాదేశ్‌లో విద్యార్థుల కొత్త పార్టీ?

ఆందోళనల ద్వారా దశాబ్దాల కాలంగా దేశాన్ని పాలిస్తున్న షేక్ హసీనా ప్రభుత్వాన్ని దింపేసిన బంగ్లాదేశ్‌లోని విద్యార్థులు కొత్త పార్టీని స్థాపించాలని అనుకుంటున్నారు. బంగ్లాలో తక్షణం ఎన్నికలు నిర్వహించాలని దేశంలోని రెండు ప్రధాన పార్టీల డిమాండ్‌ను వారు వ్యతిరేకించడమే కాక, తమ ప్రగతిశీల భావాలకు అనుకూలంగా పాలన జరగాలంటే తామే అధికారంలోకి రావాలని భావిస్తున్నారు. కాగా, బంగ్లాదేశ్ మాజీ ప్రధాని హసీనాపై విధిస్తున్న అధిక ఒత్తిడిని నిలిపివేయాలని భారత ప్రభుత్వం అమెరికాకు విజ్ఞప్తి చేసింది. అయితే ఇదంతా విద్యార్థుల ఆందోళనకు తలొగ్గి హసీనా దేశం విడిచి పారిపోవడానికి ఏడాది ముందు జరిగిందని భారత్, అమెరికా అధికారులను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ కథనాన్ని ప్రచురించింది.

## వార్తాపత్రికల్లా ముద్రించే సోలార్ ప్యానెళ్లు!

- చైనా శాస్త్రవేత్తల ఆవిష్కరణ

హాంగ్‌కాంగ్: సౌర విద్యుత్తు రంగంలో చైనా శాస్త్రవేత్తలు కొత్త ఆవిష్కరణ చేశారు. సులభంగా తయారుచేయగల కొత్త సోలార్ సెల్స్‌ను అభివృద్ధి చేశారు. సిటీ యూనివర్సిటీ ఆఫ్ హాంకాంగ్‌కు చెందిన శాస్త్రవేత్తల బృందం అభివృద్ధి చేసిన ఈ సోలార్ సెల్స్‌తో సోలార్ ప్యానళ్లను వార్తాపత్రికల్లా ముద్రించవచ్చు. ఇవి ఇతర సోలార్ ప్యానళ్ల కంటే సమర్థంగా విద్యుత్తును ఉత్పత్తి చేయగలవని శాస్త్రవేత్త అలెక్స్ జెన్ క్వాన్‌యూ తెలిపారు. న్యూస్ పేపర్‌లా ఉండే ఈ సింథటిక్ సోలార్ ప్యానళ్లను గాజు కిటికీలకు సైతం అమర్చవచ్చని, తద్వారా ఎత్తైన భవనాలు ఉండే నగరాలకు ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. త్వరలోనే పైలట్ ప్రాజెక్టుగా ఉత్పత్తిని ప్రారంభించనున్నట్టు ప్రకటించారు.



## థాయ్‌లాండ్ ప్రధానిగా పెటోంగ్టార్న్ షినవత్ర

బ్యాంకాక్: థాయ్‌లాండ్ నూతన ప్రధానిగా పెటోంగ్టార్న్ షినవత్ర (37)ను పార్లమెంటు శుక్రవారం ఎన్నుకుంది. ఆమె మాజీ ప్రధాని తక్సిన్ షినవత్ర కుమార్తె. షినవత్ర కుటుంబంలో ఈ పదవిని చేపట్టినవారిలో పెటోంగ్టార్న్ మూడో వ్యక్తి. ప్రధాని పదవిని చేపట్టడానికి దిగువ సభలో కనీసం 247 మంది సభ్యుల మద్దతు అవసరం. ఫ్యూ థాయ్ పార్టీ నేతృత్వంలోని 11 పార్టీల కూటమికి 314 మంది సభ్యుల మద్దతు ఉంది. వీరు పెటోంగ్టార్న్‌కు మద్దతు తెలిపారు. ఆమె నేతృత్వంలో ఈ కూటమి మరింత బలపడుతుందని విశ్లేషకులు చెప్తున్నారు. ప్రధాని పదవి నుంచి స్రెట్టా తవిసిన్‌ను బుధవారం కోర్టు తొలగించడంతో ఈ ఎన్నిక అవసరమైంది. ఆయన నైతిక నియమాల ఉల్లంఘనకు పాల్పడినట్లు కోర్టు తీర్పు చెప్పింది.

## హెల్మెట్ ధరించలేదంటూ బీమా పరిహారం తగ్గించరాదు

- కర్ణాటక హైకోర్టు తీర్పు

బెంగళూరు: మోటార్‌సైకిల్ రోడ్డు ప్రమాదానికి గురైనపుడు, ఆ ప్రమాదంలో ఆ బైక్‌ను నడిపిన వ్యక్తి తప్పు లేనపుడు, ఆ వ్యక్తి హెల్మెట్ ధరించలేదనే కారణాన్ని చూపుతూ, బీమా కంపెనీలు బీమా క్లెయిము సొమ్మును తగ్గించరాదని కర్ణాటక హైకోర్టు తీర్పు చెప్పింది. హెల్మెట్ ధరించిన వ్యక్తి సురక్షితంగా ఉంటారనే విషయం నిజమే అయినప్పటికీ, బాధితుడి నిర్లక్ష్యం ఆ ప్రమాదం జరగడానికి కారణమైనప్పుడు మాత్రమే ఆ వ్యక్తి తెలివిగా, జాగ్రత్తగా వ్యవహరించడంలో విఫలమయ్యారనే వాదన వర్తిస్తుందని స్పష్టం చేసింది. ప్రమాదం జరిగిన సమయంలో హెల్మెట్ ధరించనందున బాధితునికి చెల్లించవలసిన నష్టపరిహారాన్ని తగ్గించడానికి ఈ వాదన ఉపయోగపడుతుందని తెలిపింది. 2016లో వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొనడంతో గాయపడిన ఖాన్ అనే వ్యక్తి కేసులో ఈ తీర్పు చెప్పింది. ఖాన్ హెల్మెట్ ధరించలేదనే కారణాన్ని చూపి ఆయనకు పరిహారం తగ్గిస్తూ మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ 2020లో ఆదేశించింది. దీనిని ఆయన హైకోర్టులో సవాల్ చేశారు.

# పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం



రుద్రంగిలో బ్లీచింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న డీపీవో వీర బుచ్చయ్య, అధికారులు

రుద్రంగి, ఆగస్టు 16: పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని డీపీఓ వీర బుచ్చయ్య అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజన తండా గ్రామాల్లో డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ క్లోరినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటిని కుండీల్లో నిల్వ ఉంచకూడదన్నారు. ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన ప్రాంతాల్లో సిబ్బందితో బ్లీచింగ్ స్ప్రే చేయించారు. దోమలతో మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్య లాంటి జ్వరాలు వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాటరాజ్, ఎంపీఓ సుధాకార్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

#### నీటిని నిల్వ చేయద్దు

కోనరావుపేట, ఆగస్టు 16: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మామిడిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ముదాం సతీశ్ సూచించారు. శుక్రవారం గ్రామంలో డ్రై డే నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ పరిసరాలను పరిశీలించారు. వృథా వస్తువుల్లోనిల్వ ఉన్న నీటిని తొలగింపజేసి, వాటి ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి అవరణలో శుభ్రత పాటించినప్పుడే వ్యాధులు దరిచేరవని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులతో పురవీధుల గుండా, మురుగు కాలువలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఆశా కార్యకర్తలు జ్యోతి, సుజాత ఉన్నారు.

#### సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ముస్తాబాద్, ఆగస్టు 16: సీజనల్ వ్యాధుల వ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలని వైద్యసిబ్బందికి హెల్త్ సూపర్‌వైజర్ ప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో 'ఫ్రైడే డ్రైడే' ను పురస్కరించుకొని రహదారులకు ఇరువైపులా, వీధుల్లో నిలిచిన నీటి గుంతల్లో పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి శుక్రవారం ఆయిల్ బాల్స్ వేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్తలు సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ జ్వరాలు, ప్రబలకుండా వైద్య సిబ్బంది చేపట్టిన డ్రైడే కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఇక్కడ నాగరాజు అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.



ముస్తాబాద్: నిల్వ ఉన్న నీటిలో ఆయిల్‌బాల్స్ వేస్తున్న పంచాయతీ పారిశుధ్య సిబ్బంది

## రాజన్న ఆలయం..శ్రావణ శోభితం



వేములవాడా రాజన్న ఆలయ ఆవరణలో భక్తులు

వేములవాడ టౌన్,ఆగస్టు 16: శ్రావణ శుక్రవారం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో రద్దీగా కనిపించింది. వేకువజాము నుంచే భక్తులు పవిత్ర ధర్మగుండంలో స్నానాలు ఆచరించి క్యూలైన్లలో బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు రాజన్నకు ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. భక్తులు ఆలయం ముందు భాగంలో గల కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకుని, తామెత్తు బెల్లాన్ని జోకించి భక్తులకు పంచిపెట్టారు. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయ గర్భగుడిలో అభిషేక,అన్న,ఆకులపూజలు నిర్వహించుకున్నారు. గండదీపం మొ క్కులు, కల్యాణం మొక్కులు,తలనీలాలమొక్కులు,చండీహోమాలు, సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించుకున్నారు. రాజన్నను దాదాపు 20 వేలకుపైగా భక్తులు దర్శించుకున్నారని, స్వామివారికి 17 లక్షలకు పైగా ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

## అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించాలని..

- మండల పరిషత్ ఎదుట భోజనం చేసి మాజీ సర్పంచ్‌ల నిరసన



మండల పరిషత్ ఆఫీసు ఎదుట భోజనం చేస్తున్న మాజీ సర్పంచ్‌లు

గంభీరావుపేట, ఆగస్టు 16: మండల పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు ధర్నా చేశారు. సర్పంచ్‌లుగా తాము చేపట్టిన ఆయా అభివృద్ధి పనుల చెల్లింపులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. లక్షల్లో అప్పు లు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశామని, బి ల్లుల చెల్లింపులో కాంగ్రెస్ ప్రభుత్వం మమ్ములను పట్టించుకోవడం లేదన్నారు. కార్యాలయం ఎదుట భోజనం చేస్తూ అక్కడే రాత్రి వరకు ఉన్నారు. ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని భీ ష్మించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఏనుగు కేశవరావు, అల్లె సత్యం, సుతారి బాలరాజు, అజ్మీర బాల్యా నాయక్ తదితరులు ఉన్నారు.

## భారీ వర్షం.. స్తంభించిన జనజీవనం

బోయినపల్లి, ఆగస్టు 16: బోయినపల్లి మండలంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. జనజీవనం స్తంభించి పోయింది. బోయినపల్లి నుంచి కొదురుపాక వెళ్లే రహదారిలో నూతనంగా నిర్మించిన వంతెన పై నుంచి వరద నీరు చేరింది. బోయినపల్లి నుంచి వేములవాడకు వెళ్లె దారిలో మామిండ్ల సమీపంలో కూడా వంతెనపై నుంచి వరద ప్రవహించింది.



బోయినపల్లి నుంచి కొదురుపాక వెళ్లే దారిలో వంతెనపై నుంచి వెళ్తున్న వరద

## అదృశ్యమైన యువకుడి ఆచూకీ లభ్యం

- ఒర్రె వద్ద తాళ్లతో కట్టేసి ఉన్న స్థితిలో గుర్తింపు
- దవాఖానకు తరలించిన పోలీసులు

చందుర్తి,ఆగస్టు16 : చందుర్తి మండలం అశిరెడ్డిపల్లి గ్రామంలో అదృశ్యమైన ఎక్కల దేవి గంగరాజు అనే యువకుడి ఆచూకీ శుక్రవారం ఉదయం లభించింది.గ్రామస్తుల వివరాల ప్రకారం.. గంగరాజు (28) ఈనెల 15వ తేదీ నుంచి కనిపించడం లేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గంగరాజు ద్విచక్ర వాహనం, దుస్తులు, సెల్ ఫోన్ గ్రామ శివారులో కనిపించాయని సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. ఈ క్రమంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన ప్రాంతంలో పరిశీలించారు. డాగ్ స్క్వాడ్‌తో రంగంలోకి దిగి అన్వేషించారు. వ్యవసాయ బావిలో గాలింపు చర్యలు చేపట్టాగా, గంగరాజు ఆచూకీ లభించలేదు. కాగా శుక్రవారం ఉదయం గ్రామ శివారులోని ఒర్రె ప్రాంతంలో తాళ్లతో కాళ్లు, చేతులు కట్టేసి ఉండి, అరుస్తున్న గంగరాజును గుర్తించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గంగరాజును అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం చికిత్స కోసం వేములవాడ ఏరియా దవాఖానకు తరలించారు. ఈ సంఘటనపై విచారణ జరుపుతున్నట్టు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

#### వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి

తెలంగాణ చౌక్, ఆగస్టు16: వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని నిమజ్జన కమిటీ సభ్యులకు టౌన్ సీఐ కృష్ణ సూచించారు. శుక్రవారం నిమజ్జన కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. మండపాల నిర్వహణ, నిమజ్జనంపై సూచనలు చేశారు. గతంలో జరిగిన తప్పిదాలను మళ్లీ జరగకుండా పక్క ప్రణాళితో వ్యవహరించాలన్నారు. ఊరేగింపులో డీజేకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు.

ఈ చిత్ర నటీనటులు హీరో, హీరోయిన్ మరియు సాంకేతిక నిపుణులు, నేడు ఈ క్రింది థియేటర్లకి విచ్చేయుచున్నారు. ఫస్ట్ షోకు గం. 6.15 ని.లకు మైత్రి విమల్ ఎ/సి - బాలానగర్




MYTHRI THEATRES విమల్ 70 ఎ/సి - బాలానగర్ 6.15PM (Fully Renovatedతో ప్రారంభ చిత్రం)

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 2.45,9.45 మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,6.15,9.45

PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్- పంజాగుట్ట 4.40PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్ 1.20PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.30PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.20PM
PVR పివిఆర్- ఎర్రమంజిల్ 1.00PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.00PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 4.30PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.20PM
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 1.20PM
PVR PRISM మాల్-గచ్చిబౌలి 4.00PM
PVR ఎస్2 సినిమాస్ ఎ/సి - మల్లాపూర్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 14.15PM
INOX GSM - మదీనాగూడ 1.40PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.40PM
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 1.35PM
INOX అశోక - వై.జంక్షన్ 4.15PM
INOX Prism - గచ్చిబౌలి 4.00PM
AMR ఎఎంఆర్- మౌలాలి 2.15PM
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ 1.30PM
MOVIETIME స్కైమాల్-సనత్‌నగర్ 7.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 8.15PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis CCPL- మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis DLS - ఉప్పల్ 1.55,11.00PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 1.45PM
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ
మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.20PM
మిరజ్ - ఐడిపిఎల్ 4.30PM
మిరజ్ - చందానగర్ 4.20PM
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహ - మియాపూర్
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.20PM
TIVOLI సికింద్రాబాద్ 10.45,4.50PM
ఎఎఎ - అమీర్‌పేట్ 1.20PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.50,4.40PM
AMB ఎఎంబి -గచ్చిబౌలి 4.20PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN సినీమార్ట్- ఆర్.సి.పురం 1.20PM
ASIAN శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ASIAN ఏషియన్‌రాధిక ఎ/సి - కాప్రా
లక్ష్మీకళ - మూసాపేట్ 11.10AM
PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.30,5.40PM
జెపి - చందానగర్ 4.35PM
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్‌బినగర్
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.30PM
ASIAN షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్
GPR జిపిఆర్-కూకట్‌పల్లి 10.00,4.15PM

కెపియస్ 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం, జిహెచ్ఆర్ 70 ఎంఎం ఎ/సి - కోదాడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP